TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 77 బుధవారం, ఏప్రిల్ 15, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# నియోజకవర్గాల పునర్విభజన

## విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

- దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శ



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి( పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూవమర్శించారు. ఓర్వలేకపోతున్నారు. గత ంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేకపోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. తప్పులు సరిదిద్దుతూ పాలన..పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ(+ూణూ) ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

### కేటీఆర్ నీ చెల్లి అడిగే ప్రశ్నలకు

# సమాధానం చెప్పు



**ఖమ్మం జిల్లా, ఏప్రిల్14 :** బీఆర్‌ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్‌ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుక ున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలు కూడికలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో మీ చెల్లే చెబుతుందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల ం కార్యక్రమం (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు

# కుట్రలు చేస్తున్నాయి



ఖమ్మం జిల్లా, ఏప్రిల్14: దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి.నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేద్దాం.కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల

## పునర్విభజన



దేశంలో లోక్‌సభ, శాసనసభ సీట్ల పెంపు, సరిహద్దుల మార్పులు, మహిళా రిజర్వేషన్ల అమలు కోసం కీలకమైన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరగనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ ప్రక్రియను కేంద్రం చేపడుతుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటయ్యే కమిషన్?లో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా ఎన్నికల కమిషనర్ ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉంటారు. ఆయా రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లు కూడా ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. పునర్విభజన ప్రక్రియకు సహకరించేందుకు ప్రతి రాష్ట్రం నుంచి ఐదుగురు లోక్‌సభ సభ్యులు, ఐదుగురు శాసనసభ్యులు అసోసియేట్ సభ్యులుగా ఉంటారు. వారికి ఎటువంటి ఓటుహక్కు కానీ నిర్ణయాధికారం కానీ ఉండదు.

## కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కేసీఆర్‌కు తాకట్టు పెట్టారు



**హైదరాబాద్, ఏప్రిల్14 :** మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఎప్పుడూ తక్కువ చేసి చూడలేదని తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. ఆయన మర్యాదను తగ్గించేలా ఎప్పుడూ తాము మాట్లాడలేదని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి గౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించలేదని తెలిపా రు. 2023 ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం అంతా కష్టపడ్డామని చెప్పుకొచ్చారు. జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో రేవంత్ రెడ్డి (మంగళవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశా నికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్, జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు నందయ్య, ఇతర ముఖ్య నాయకులు హాజర య్యారు. జీవన్ రెడ్డి లాంటి వారు పార్టీ వీడినా, తాము కాంగ్రెస్‌లోనే కొనసాగుతామని ముఖ్య నాయకులు స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామని నేతలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కలసికట్టుగా పనిచేస్తామని సీఎం రేవంత్ రెడ్డికు నేతలు వివరించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించామని అన్నారు. నిజామాబాద్ నుంచి పోటీ చేస్తానని కోరితే పార్టీ టికెట్ ఇచ్చిందని ప్రస్తావించారు. దురదృష్టవశాత్తు జీవన్ రెడ్డి ఓడిపోయారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా జీవన్ రెడ్డి సూచించిన వారికే టికెట్లు ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో ఆయనకు, ఆయన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తు కు హామీ ఇచ్చినా జీవన్ రెడ్డి వినలేదని అన్నారు. మొండిపట్టుతో జీవన్ రెడ్డి పార్టీ వీడారని తెలిపారు. 40 ఏళ్లు ఆయన కోసం పనిచేసిన కార్యకర్తలను మోసం చేసి దుర్మార్గు డైన కేసీఆర్‌తో జతకట్టారని అన్నారు. జీవన్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ దగ్గర చేతులు కట్టు కుని నిలబడటం బాధాకరమని చెప్పుకొచ్చారు.

### అంబేడ్కర్ కొందరి వాడు కాదు..

# అందరి వాడు



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** బీఆర్‌ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్‌కు గౌరవం ఇవ్వలేదు.అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటుంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు.మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా..ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు.

### క్వాంటం టెక్నాలజీలో ఏపీ

# చారిత్రాత్మక అడుగు



**అమరావతి, ఏప్రిల్14 :** ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని క్వాంటం నూతన అధ్యాయం ఏపీలో ఆవిష్కృతమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భారత్‌లో తొలి క్వాంటం రెఫరెన్సు ఫెసిలిటీని సీఎం చంద్రబాబు (మంగళవారం) ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్, డీఎస్టీ సహా వేర్వేరు క్వాంటం కంపెనీల ప్రతినిధులు, ఐఐటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్‌లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించేలా సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ రెండు కంప్యూటర్ల ఆవిష్కరణతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రెఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రం ఏపీ అని అభివర్ణించారు. వీటితో క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ సమకూర్చుకున్నదని చెప్పుకొచ్చారు. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్‌లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాల తయారు చేసే కంపెనీలు, పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు ఉపయోగపడేలా క్వాంటం టెస్ట్ బెడ్స్ ఉండనున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### రేవంత్ వ్యాఖ్యలు అంబేడ్కర్

# ఆశయాలకు వ్యతిరేకం



**ఢిల్లీ, ఏప్రిల్ 14 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. (మంగళవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు.వారు ఎక్కడి నుంచి పోటీ చేశారు..?బీజేపీ నేత లక్ష్మణ్ వలస పోయారని సీఎం అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడా లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..? అనేది సీఎం చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు.

# పేరుపల్లిలో అంబేద్కర్ 135వ జయంతి వైభవంగా

**- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**
**పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**
**-- దామాల సత్యం**





ఖమ్మం జిల్లా బ్యూరో కారేపల్లి టౌన్ ఏప్రిల్ 14

ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశానికి మూలస్తంభమని, దానిని కాపాడటం ప్రతి భారత పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా కొనసాగించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, అంబేద్కర్ నినాదాలతో ప్రాంతం మార్మోగింది.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత దామాల దేవయ్య, గ్రామ సర్పంచ్ బానోత్ పద్మ, ఉప సర్పంచ్ మల్లెల భవాని, గ్రామ సెక్రటరీ సురేష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దలు, నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వక్తలు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై నిలబడి ఉన్నాయని, ఆ మార్గంలోనే సమాజం ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం కూడా ఆ దిశగా మరింత కృషి చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావురి శ్రీను దామాల వెంకన్న దామాల రామారావు బొల్ల రమేష్ మల్లెల నాగేశ్వరావు బానోత్ వీర భద్రు వరద సాయికుమార్ బానోత్ నెహ్రూ అంగన్వాడీ హెల్త్ వర్కర్స్ పలు పార్టీ నాయకులు మీడియా ప్రతినిధులు కందుల ప్రసాద్ రాయల శ్రీను రషీద్ అక్తర్ నిర్మల వార్డ్ మెంబర్ లు మహిళలు అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లా సంగెం పెద్ద తండ గ్రామ పంచాయతీ లో



వరంగల్ జిల్లా ఏప్రిల్ 14 న్యూస్

భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి ప్రతీక, భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనకు మన ఘన నివాళులు

గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ గుగులోత్ వినోదరవీందర్ నాయక్

పేదరికం నుంచి ప్రారంభమైన ఒక జీవిత ప్రయాణం...

అవమానాలు ఎదుర్కొన్న ఒక బాలుడు...చదువును ఆయుధంగా తీసుకొని... దేశాన్ని మార్చిన మహానుభావుడు!మనకు ఈ రోజు ఉన్న హక్కులు...స్వేచ్ఛ... సమానత్వం... ఓటు హక్కు...ఇవి అన్నీ ఆయన చేసిన పోరాటం ఫలితం.బడుగు బలహీన వర్గాలకు గౌరవం...మహిళలకు హక్కులు...ప్రతి మనిషికి సమానత్వం --- ఇవన్నీ ఆయన కలలు కాదు...మన దేశంలో నిజం చేసిన విప్లవం!"శిక్షణ పొందండి, సంఘటితమవండి, పోరాడండి"

ఈ ఒక్క సందేశం మన జీవితాలను మార్చగలదు. ఆయనను స్మరించుకోవడం మాత్రమే కాదు... ఆయన ఆలోచనలను మన జీవితంలో అమలు చేయడం నిజమైన నివాళి.


అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగాన్ని గౌరవిద్దాం...సమానత్వాన్ని కాపాడుదాం...

న్యాయం కోసం నిలబడదాం!ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ గ్రామ సిబంది గ్రామ పెద్ద మనుషులు పాల్గొన్నారు. జై భీమ్! జై భారత్!

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ

న్యూఢిల్లీ, తెలంగాణ భవన్:

భారత రాజ్యాంగ శిల్పి, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సాహం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించబడింది.జయంతి ఉత్సాహానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కోఆర్డినేటర్ కొప్పులాజు గారు పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు మాజీ కేంద్రమంత్రి శ్రీ బలరాం నాయక్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ రవీంద్ర నాయక్ గారు, మన ఎమ్మెల్సీ శ్రీ శంకర్ నాయక్ గారు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోహన్ సింగ్ గారు అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ , ప్రధాన కార్యదర్శులు నారాయణ నాయక్ బస్కి నాయక్ , భీముడు నాయక్, హరి ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆలోచనలను అనుసరించి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు





# కృష్ణా చెక్ పోస్ట్ వద్ద మద్యం పట్టివేత



మన మహతినేసే ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలం. తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న కృష్ణ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల్లో అక్రమంగా మంగళవారం అబ్కారీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది యువకులు జల్సా కోసం గోవాకి వెళ్లి తిరిగి వస్తుండగా అనుమానం ఉన్న వాహనాలు తనిఖీ చేశామన్నారు. 6 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక నివేదిక కింద కేస్ నమోదు చేసి నారాయణ పేట ఎస్ హెచ్ ఓకి అప్పగించారు. ఈ తనిఖీలో సీఐ శ్రవణ్ కుమార్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహాయోధుడు అంబేద్కర్

**బిఅంబేద్కర్ ఆశయాల సాధనే మనందరి లక్ష్యం కావాలి..**
**టిడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్..**
**అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ట్రైబల్ జర్నలిస్టులు. లావుడియా పల్లవి రాజు నాయక్, రామన్న నాయక్, శ్రావణ్ కుమార్, వెంకట్, వీరన్న నాయక్.**








హనుమకొండ,ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మంగళవారము హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహానికి... పూలమాలవేసి ట్రైబల్ జర్నలిస్టులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక అసమానతలపై, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ అంబేద్కర్. ఆయన చూపిన బాటలో నడవడం ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. స్వాతంత్ర్య భారత దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించి, పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం కల్పించిన దార్శనికుడు అంబేద్కర్. విద్య, సంఘటితం, ఉద్యమించు అనే మహామంత్రాన్ని అందించి బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం నింపారన్నారు. న్యాయశాస్త్ర కోవిదుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘ సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా వెలుగొందిన అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన కలలు కన్న సమతా భారతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఈ జయంతి సందర్భంగా యువత అంబేద్కర్ జీవితాన్ని, రచనలను చదివి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు . కుల, మత, లింగ వివక్ష లేని సమాజ నిర్మాణమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పునరుద్ఘ టించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు లావుడియా రాజు నాయక్, బానోతు రామన్న నాయక్, సిపిఎం జిల్లా నాయకులు వీరన్న నాయక్, ఎల్ హెచ్ పి ఎల్ ఎచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్, పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



నారాయణపేట ప్రతినిధి:భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ.. కుల రహిత సమాజం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని, బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మరియు యన జీవితం అంట సమానత్వం స్వేచ్ఛ విద్య కోసం పోరాడారు అని ఆయన అన్నారు ఈ కార్య క్రమం లో పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్, హనుమంతు, నరసింహ, రామన్ గౌడ్, అరుణ్ గౌడ్, అశోక్ మరియు మద్దూరు మండల నాయకులు వెంకటేశ్, అరుణ్, శబరిష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజు జాతి అభివృద్ధి కోసం ఒకటైన అగ్ర నాయకులు

**మా విధానం నినాదం ముదిరాజుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యమని చాటే అద్భుత దృశ్యం**





**మన మహతి న్యూస్ ప్రతినిధి.**కోకాపేటలో ముదిరాజుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు ఎకరాల్లో నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించిన ముదిరాజ్ అగ్ర నాయకులుపార్టీలకు అతీతంగా ముదిరాజుల కోసం ఒక్కటై జై కొట్టిన ముదిరాజ్ నాయకులుకోకాపేటలో ముదిరాజుల కోసం నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించిన రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామిక అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, ముదిరాజ్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్, ఇతర ముదిరాజ్ నాయకులుఅన్నలంత ఒక్కటై ముదిరాజుల భవిష్యత్తు కోసం పండగ సాయన్న, కొరివి కృష్ణస్వామి, కానిస్టేబుల్ కృష్ణయ్యల స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ముదిరాజ్ అగ్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్న ముదిరాజ్ సమాజం సమాజంపార్టీలు వేరైనా మా జాతి అభివృద్ధి కోసం ఒక్కటయ్యామని నిరూపించిన ముదిరాజ్ అగ్ర నాయకులు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్** నియోజకవర్గం.భారత్ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని (ఏప్రిల్ 14) పురస్కరించుకొని, మక్తల్ అంబేద్కర్ భవనం ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మక్తల్ పరిసర ప్రాంతాల నుండి విశ్రాంత పీఈటి బి. గోపాలం శిక్షణలో శిక్షణ పొంది, వివిధ క్రీడలలో రాష్ట్ర ,జాతీయస్థాయిలో పాల్గొన్న 58 క్రీడాకారిణులను, క్రీడాకారులను, కోచ్ బి. గోపాలమును అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కురుమయ్య, బి. కొండయ్య, చైర్మన్ మానస, పి. నరసింహ గౌడ్, చిన్న హనుమంతు, రిటైర్డ్ సీఐ ఎల్. రాములు, జుట్ల శంకర్, జుట్ల నర్సింలు, విభూషణ్, విజయ్ కుమార్ సంఘం సభ్యులు మెమొంటో శాలువా అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులను గుర్తించి అభిమానంతో ఘనంగా సన్మానించి, గౌరవించి ప్రోత్సహించి నందులకు అంబేద్కర్ యువజన సంఘం వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# మక్తల్ లో. ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు..



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తపస్ నాయకులు పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల లో తపస్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డా. బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమ సమావేశంలో తపస్ జిల్లా నాయకులు రవీందర్, నాగార్జున గార్లు మాట్లాడుతూ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, న్యాయకోవిధుడు, రాజనీతిజ్ఞుడు, రాజ్యాంగ ప్రదాత,ప్రగాఢ దేశభక్తుడు అయిన అంబేద్కర్ ను కులం ఆదారిత రిజర్వేషన్ అంశానికి పరిమితం చేయడం శోచనీయమని, అంబేద్కర్ కేవలం స్వతంత్ర భారతదేశాన్ని మాత్రమే ఊహించలేదు, న్యాయ సమ్మతమైన ఒక విశ్వ గురువుగా భావించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, మక్తల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు నరసింహ, రాకేష్ కుమార్ మాగనూరు మండల అధ్యక్షుడు బాబురెడ్డి, తపస్ సభ్యులు రాజాంజనేయులు, జగదీశ్, రవీందర్ రెడ్డి,నరేష్, సురేష్, ప్రవర్ధన్ రెడ్డి, నర్సిములు, రమేష్, శివరాజ్,పిటిఐ నర్సిములు, తపస్ సీనియర్ నాయకులు దేవరీ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135.వ జయంతి వేడుకలు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,ఏప్రిల్.15** ఎస్సీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135.వ జయంతి ఘనంగా నిర్వహించారు వేడుకలు అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన ఈ వేడుకల్లో మహనీయుని విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన నేతలు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా. గద్దల ఆదాం మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కోసం తన తుది శ్వాస వరకు పోరాడి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించి అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు అయినారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి దొడ్డ నారాయణ,మండల అధ్యక్షులు మెరుగు రంజిత్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి,వేల్పుల కృష్ణారావు, సీనియర్ నాయకులు వేల్పుల నాగేశ్వరరావు,మండల సహాయ కార్యదర్శి శిరసాని ప్రసాద్, మెరుగు సంపత్,పాలెపు ప్రసాద్,రామిశెట్టి శ్రీరామ్,అచ్చం రాజు,టీడీపీ పులివర్తి కోటేశ్వరరావు,మోదుగు రవి మన్నే లక్ష్మణ్,నాగరాజు, లక్ష్మణ్,ఎం.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి పండుగ

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పరమ పూజ్య,బోధిసత్వ,బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135 వ జయంతి పండుగను మహనీయుల జయంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు,గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు యువతి యువకులు, మహిళలు,కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా సాహెబ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంద నాగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ద్వారానే అసమానతలు తొలగిపోయి ఆత్మగౌరవంతో జీవించే వెసులుబాటు ఉంటుందని బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ఆధారంగా ఇది ఋజువు అయిందని వారి పోరాటాన్ని త్యాగాన్ని గుర్తుచేసుకొని హిత బోధ చేశారు.మండల తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు అని అందరి హక్కుల కోసం పోరాడిన మహా త్యాగి అని కొనియాడారు.ముఖ్యంగా మహిళల హక్కుల కోసం వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడారు దాని ఫలితంగానే ఈనాడు స్వేచ్ఛ సమానత్వం పొందుతున్నామని తెలియజేశారు.మండల ఎస్సై మేడ ప్రసాద్,ఎంపీడీవో జమల రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో





అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించారని లింగ వర్ణ వర్గ బేధాలు లేకుండా ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదులు వేశారని వారి దీర్ఘ దృష్టిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు అధికారులు ఎంఈఓ,ఎంపిఓ,ఏఎస్ఐ దేవ్ సింగ్,ప్రజా ప్రతినిధులు మరియు నిర్వాహక కమిటీ సభ్యులు భూపల్లి నరసింహారావు,కే.వి రమణ,దేవంగి రమణయ్య,ఇసంపల్లి వెంకటేశ్వర్లు,ఇరుగు ఈశ్వరరావు,భజన సతీష్,ఇసంపల్లి సురేష్,పుట్టి ప్రసాద్, సెనగ కిరణ్,కేసుపాక ప్రవళిక,తోకల శ్రీనివాసరావు,బర్ల నాగమణి,గుద్దేటి ప్రవీణ్ కుమార్,బర్ల నరసింహారావు,వాలదాసు సాలయ్య,కోట రమేష్,భజన ప్రసాద్,బబ్బు రాయుడు,గంగపురి చంద్రశేఖర్,మంద ప్రసాద్,కేసుపాక సీతారాంబాబు,నందిపాటి పండు,బర్ల ముత్యం,బర్ల నాగేశ్వరరావు, కుమ్మరిపల్లి నాగరాజు,గంజి బలరాం,పెరుమాళ్ళ రాంబాబు,రేవంత్ సాయి,కువ్వారపు కోటి,పాషా,గుడ్ల వెంకీ,తోకల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య సేవలకు స్ఫూర్తిగా

**మన మహతి న్యూస్ :రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్ పేరిట సేవా కార్యక్రమాలకు శ్రీకారం**

**రాజంపేట మహతి న్యూస్**

మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య చేసిన సేవలను స్మరించుకుంటూ, అదే సేవా స్ఫూర్తిని కొనసాగించాలనే ఉద్దేశంతో రాజంపేటకు చెందిన యువకులు మరియు కువైట్ ఎన్ఆర్ఐ సంస్థ ప్రతినిధులు ముందుకు వచ్చారు.మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, బ్రహ్మయ్య చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని, ఆయన చూపిన మార్గంలో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. అదే సమయంలో, ఆయన తనయుడు రాజంపేట తెలుగుదేశం పార్టీ యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్ ప్రజలకు మరింత దగ్గరగా ఉండి సేవ చేయాలని ఆకాంక్షించారు.త్వరలో పసుపులేటి వీర పవన్ కుమార్ పేరిట పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు



వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా సామాజిక సేవను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ,బ్రహ్మయ్య ఆశయాలను కొనసాగించడం తమ



బాధ్యతగా భావిస్తున్నామని, ఆయన సేవల వారసత్వాన్ని నిలబెట్టే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు గా నిలుస్తామని తెలిపారు.

# యువత అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు కృషి చేయాలి:

**ఎస్పీ డాక్టర్ వినీత్ ఐ పి ఎస్**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మంగళవారం ఉదయం నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భీంరావ్ రాంజీ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఒక ప్రతిభావంతమైన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా కూడా సేవలందించారని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్షను నిర్మూలించేందుకు జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు.అలాగే, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్



సేవలు అమూల్యమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను సమాజంలో స్థాపించడంలోఆయన పాత్ర అత్యంత గొప్పదని తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను లోతుగా అర్థం చేసుకుని, వాటిని ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలను జీవితంలో అనుసరించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలంటే అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, ఆర్మ్డు మరియు రిజర్వ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరువూరు శాసనసభ్యుల కార్యాలయంలో ఘనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135.వ జయంతి వేడుకలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.15**

తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు వారి కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 135.వ జయంతి కార్యక్రమాన్ని ధర్మవరం నిర్వహించారు.శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు, ఈ సందర్భంగా. అంబేద్కర్ వారి ఆశయాలు,సిద్దాంతాలు నేటి సమాజానికి ఎంత అవసరమో వివరించారు.

భారత రాజ్యాంగ నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడిగా అంబేద్కర్ సేవలను కొనియాడారు.

ఏప్రిల్ 14,1891.లో పుట్టిన డాక్టర్ అంబేద్కర్ దేశ మొదటి ప్రధాని నెహ్రూ కేబినెట్లోన్యాయ శాఖ మంత్రిగా చేశారని,ఆర్థిక వేత్తగా,ప్రొఫెసర్గా, లాయర్గా,రాజ్యాంగ నిర్మాతగా ఇలా ఎన్నో సేవలు అందించారని, స్వాతంత్ర్య పోరాటంలో అపర మేధావిగా తనదైన మార్క్ చూపించారని,దీన జనులు, దళితుల హక్కుల కోసం అంబేద్కర్ గారు పోరాడారని శాసనసభ్యులు పేర్కొన్నారు.భారత గడ్డపై డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ పుట్టడం మన భారతదేశ అదృష్టంగా భావించవచ్చని,ఎందుకంటే ఆయన మామూలు వ్యక్తి కాదని, మహోన్నత భావాల శక్తి అని, ఆయన జీవితం కన్నీటి సంద్రం అని,ప్రతి రోజూ పోరాటాల మయం,చుట్టూ అవమానాలు, హేళనలు చేసే సమాజం, అంటరానివాడిగా ముద్ర,ఏం చేద్దామన్నా సమస్యే ఒక్క అడుగు



ముందుకు వేసేలోపు,వెనక్కి లాగేసేలా వంద అడుగుల కుటిల

యత్నాలు అలాంటి చోట అన్నింటినీ మౌనంగా భరిస్తూ, పర్వతమంత సహనంతో మెలగుతూ,ఉలి చెక్కిన శిల్పంలా తనను తాను మలచుకుంటూ, రాజ్యాంగ నిర్మాతగా మారి, ఈ దేశానికి సరైన దిశా నిర్దేశం చసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ అని శాసనసభ్యులు కొనియాడారు.అంబేద్కర్ జీవిత గాథ,విద్యపై ఉన్న పట్టుదల,అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి, సామాజిక న్యాయం కోసం చేసిన ఉద్యమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని శాసనసభ్యులు వారు పిలుపునిచ్చాయి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ జీవితం,ఆయన చూపిన మార్గం, రాజ్యాంగ విలువల ప్రాముఖ్యత గురించి విశదీకరించారు. సమానత్వం,స్వేచ్ఛ,సోదరభావం వంటి విలువలను సమాజంలో పెంపొందించాలని సంకల్పించారు.


ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువత,అభిమానులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయంలో జై భీమ్ సేవాదళం(భారత్)ఆధ్వర్యంలో ఘనముగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఏప్రిల్.15** తిరువూరు మూక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయంలో జై భీమ్ సేవా దళం(భారత్)ఆధ్వర్యంలో

జై భీమ్ అసోసియేషన్,ప్రజా సంఘాల నేతృత్వంలో ఘనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135.వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జై భీమ్ అసోసియేషన్ జోనల్ 2- గౌరవ అధ్యక్షుడు అన్నవరపు సత్యనారాయణ,తిరువూరు నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ ఉపాధ్యక్షులు అడ్వకేట్ మర్చకట్ల కుమార్,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. జై భీమ్ అసోసియేషన్ సెక్రెటరీ గద్దల యేసు పాదం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మారా బత్తుల గోపాల్ మాట్లాడుతూ ఈరోజు భారతదేశ గర్వించ దగ్గ రోజు భారత రాజ్యాంగ మేధావి భారత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించిన రోజు అని ఆయన చేసిన కార్యక్రమాలను కొనియాడారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత్త,అంబేత్కర్ ఈస్టు మెహర్ బాబా మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతిలను ఆ ఒక్కరోజు మాత్రమే జరుపుకునే కొందరు నాయకులు అధికారులు కొంతైనా అంబేద్కర్ ఆశయాలను పాటిస్తే సమాజంలో పేదవారిపై జరుగుతున్న దాడులు పేదవారికి జరుగుతున్న అవినీతి అక్రమాలను కొంతైనా అరికట్టిని వారు అవుతారని మెహర్ బాబా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు సమాజాన్ని రక్షించవలసిన కొందరు అధికారులు కొందరు నాయకులు కలిసి పేద దళితులను వారు






భూములను దోచుకుంటూ అవినీతి అక్రమాలను అరికట్టవలసిన వంటి వారు అవినీతి అక్రమాలకు సహకరిస్తూ పోతున్నారని కానీ అంబేద్కర్ ఆలోచన ప్రకారం వీరి ఆలోచనలను ఆచరణలో పెడితే పేదలకు కొంతవరకు అయినా న్యాయం జరుగుతుందని మెహర్ బాబా ఆవేదన వ్యక్తం చేశారు

ఈ సందర్భంగా ఈ సభకు అధ్యక్షత వహించిన జై భీమ్ అసోసియేషన్ సెక్రెటరీ ఏసు పాదం ఈ కార్యక్రమానికి వందన సమర్పణ తెలుపుతూ.

కచ్చితంగా అంబేద్కర్ మార్గాలలో మనందరం నడుద్దాము ఆయన అడుగుజాడలను అనుసరిద్దాము రాబోవు రోజులలో అంబేద్కర్ మార్గదర్శకములో మనము నడుస్తూ అందరిని నడిపిద్దామని ఆ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జై భీమ్ సేవాదళం(భారత్)మహిళా అధ్యక్షురాలు భ్రమరాంబ, సామాజిక దళిత మహిళ దోమందల మనోహర,హెల్పింగ్ హ్యాండ్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్,రాయపూడి నాగ ముత్యం,జై భీమ్ అసోసియేషన్ సభ్యులు - బానావత్ బ్రహ్మయ్య,బంక లాబాన్,గడ్డిపాటి తిరుపతరావు,కొత్తపల్లి రామారావు,మానికొండ విజయ్ గోపాల్,గొల్లమందల కృష్ణయ్య,సిరికొండ యలమందల రావు,వేల్పుల పుల్లయ్య,వాసం వంశీకృష్ణ,సామాజిక కార్యకర్త మాదాస్ టైటాస్,

సింగపోగు రాంబాబు,బాలమర్తి సురేష్,తదితరులు పాల్గొన్నారు,

## తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఘనముగా డా"బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాం తిరువూరు న్యూస్,ఏప్రిల్.15** తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఘనముగా భారతరత్న,డా" బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1991.లో ఏప్రిల్ 14.న పుట్టిన అంబేద్కర్.దేశ మొదటి ప్రధాని నెహ్రూ క్యాబినెట్లో న్యాయ శాఖ మంత్రిగా. పనిచేశారని ఆర్థిక వేతగా ప్రొఫెసర్ గా లాయర్ గా పని చేశారని.అదేవిధంగా కొవ్వొత్తి తాను కాలిపోతూ కూడా అందరికీ వెలుగునిచ్చినట్లుగా ఆయన జీవితంలో ఎన్నో శ్రమలను అనుభవించి ఎవరి హక్కులను వారికి ప్రసాదించిన మహానుభావుడని ఈ సందర్భముగా ఆయనను కొనియాడారు.ఈ వేడుకలలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరువూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో - తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఘనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు - పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి!**

**అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.15**

తిరువూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో.తిరువూరు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఘనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సర్కిల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు పోలీస్ స్టేషన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు మాట్లాడుతూ సమానత్వం చట్టపరమైన పరిపాలన రూల్స్ ఆఫ్ ల మరియు ప్రాథమిక హక్కుల పరిరక్షణపై డా"బి.ఆర్ అంబేద్కర్





దూర దృష్టి పోలీసు శాఖ పనితీరుకు మార్గ దర్శనం గా నిలుస్తుందని తెలిపారు. ఆయన ఆశయాలు పోలీస్ సిబ్బందిని నిష్పక్షపాతముగా నిజాయితీగా మరియు అంకితభావంతో విధులు నిర్వహించేందుకు ప్రేరేపిస్తున్నాయని పేర్కొన్నారు.తిరువూరు పోలీస్ స్టేషన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగ విలువలు సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ సిబ్బందికి అవగాహన కల్పించారు సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు న్యాయము అందేలా పని చేయాలని ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకిత భావంతో పని చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమాలలో ఆయా కార్యాలయాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన బత్తుల మధు చంద్



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ** :హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,అంబేద్కర్ ఒక వర్గానికో,ఒక జాతి కో చెందిన మహనీయుడు కాదు,ఆయన మన దేశం మొత్తం గర్వించాల్సిన మహోన్నత వ్యక్తి. సమానత్వం, న్యాయం,హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమైనది అనిఅంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు.దేశ రూపురేఖలను మార్చిన మహా శక్తి అని ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## వారియర్స్ అకాడమీలో కోచింగ్ ఉచితం కొలువు శాశ్వతం డాక్టర్ మణికంఠ గౌడ్.


**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** కేంద్రం లో రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా వారియర్స్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ లయన్ రవికుమార్ గౌడ్ డైరెక్టర్ అంజనేయులు ఆర్మీ కోశాధికారి బలరాం అంబిక కోచ్ అండ్ మేనేజ్మెంట్ చక్రవర్తి పి ఈ టి ఎన్ఐఎస్ కోచ్ ఉపాధ్యాయులు వెంకన్న శ్రీనివాసులు రాము ఆధ్వర్యం లో అంబేద్కర్ జయంతి సందర్భంగా

వారియర్స్ డిఫెన్స్ ఆర్మీ మరియు కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇస్తున్న నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన రవికుమార్ గౌడ్ ఆధ్వర్యం లో మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ హాజరు అయి శిక్షణ పొందుతున్న అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి వారిరర్స్ డిఫెన్స్ అకాడమీ ని నిర్వహిస్తున్న అకాడమీ చైర్మెన్ లయన్ రవికుమార్ గౌడ్ డైరెక్టర్ ఆంజనేయులు ఆర్మీ మరియు కోశాధికార్లను మరియు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు ఎలాంటి లాభపేక్ష లేకుండా ఇలాంటి ఉచిత శిక్షణ తరగతులను మరియు బోజన సదుపాయాలతో పాటు వారు ఉండడానికి వసతి గృహం ఏర్పాటు చేసి విదార్థి



విద్యార్థులను బావి తరాలకు దేశ రక్షణ కొరకు తయారు చేస్తున్న వారియర్ డిఫెన్స్ అకాడమీ కి అభ్యర్థులు మంచి పేరు తీసుకరావాలని మంచిగా గా కష్టపడి సమాజం లో మంచి పేరు తెచ్చుకొని మీ కుటుంబానికి గౌరవం తెచ్చేలా ముందు ముందు మీ లాంటి వారి మీ వారియర్స్ అకాడమీ ని మీరే నడుపుతూ భవిష్యత్తులో ఈ అకాడమీ కి గౌరం తీసుకవస్తూ ఎంతో మంది పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ ఇంకా చాలా మంది అభ్యర్థులను భావితరాలకు దేశ రక్షణకు రాష్ట్ర నిర్మాణం లో పాలుపంచుకోవాలని ఆయన ప్రసంగించారు మరియు జనసేన నారాయణపేట ముఖ్య నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులను మరియు వారియర్స్ అకాడమి చైర్మన్ డైరెక్టర్ జనరల్ సెక్రటరీ గార్లను ఆయన అభినందించారు ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు బలరామ్ అరుణ్ గౌడ్ అశోక్ హన్మంతు నరేష్ గౌడ్ రామన్ గౌడ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమే నిజమైన ధర్మం: జగ్గారెడ్డి





**సంగారెడ్డి,ఏప్రిల్ 14,మన మహతి న్యూస్ :**

సంగారెడ్డి పట్టణంలోని గొల్లగూడెంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో భాగంగా మాట్లాడుతూ జగ్గారెడ్డి, మల్లన్న మరియు బీరప్ప దేవుళ్ల కథల్లోని ప్రధాన సందేశం ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమేనని పేర్కొన్నారు. ఏ కులం, ఏ మతం అనే తేడా లేకుండా అందరూ పరస్పరం సహకరించుకుంటూ జీవించాలనే సందేశాన్ని ఈ కథలు తెలియజేస్తాయని అన్నారు.సమాజంలో ఐక్యత, సహకారం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఈ విలువలను పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒగ్గు కళాకారులు చెప్పిన మల్లన్న, బీరప్ప కథలను జగ్గారెడ్డి ఆసక్తిగా వీక్షించారు.

ఈ వేడుకల్లో సంగారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్ కూన వనితా సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కి ఘన నివాళులు:

**- కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మసీద్ బండ గ్రామంలోని విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కోట్లాది పీడిత, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించిన గొప్ప దార్శనికుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.రాజ్యాంగ




రూపకల్పనలో అంబేద్కర్ కృషి అపారమని, ప్రతి భారతీయుడు గౌరవించే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వర్గీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారని అన్నారు. తద్వారా అందరికి సమాన హక్కులు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దళితుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. సభాపతి స్థానాన్ని దళితవర్గానికి కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని చాటుకుంది అని అన్నారు. 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందామని తెలిపారు.విద్య, హక్కులు, అవకాశాల్లో సమానత్వం సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు.ఈ జయంతి సందర్భంగా మసీద్ బండ లోని మాదిగ శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక డీఎస్పీ వెంకటేశ్వర్లు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్,మారబోయిన మహేష్ కుమార్ యాదవ్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ గోపాల్ , ఎండి ఇమ్రాన్ నాగరాజ్ విజయ్ ఆకాష్ రోహిత్ గౌడ్ లావణ్ కుమార్, పాల్గొన్నారు.

## పునర్విభజనపై దక్షిణాదికి అన్యాయం: జగ్గారెడ్డి



**సంగారెడ్డి,ఏప్రిల్ 14,మన మహతి న్యూస్ :** సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లే నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తుందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ు. జీుస్త్రస్తు =వుుఎ అన్నారు. ఇది దక్షిణాది రాజకీయ ప్రాధాన్యాన్ని తగ్గించే కుట్రగా పేర్కొన్నారు.
బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, బీఆర్ఎస్ నేత తో . హరీష్ రావు ఆరోపణలకు విలువ లేదన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పై భూదందా ఆరోపణలు నిరాధారమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ నేత సీతక్క పై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ కేబినెట్‌లో ఉంటే తప్పేమీలేదని తెలిపారు.సంగారెడ్డి అభివృద్ధిపై మాట్లాడుతూ, 10 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని, మరో 15 వేల మందికి ఇవ్వనున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డికి వచ్చే అవకాశం ఉందన్నారు.

# అంబేద్కర్ చూపిన మార్గం అందరికీ ఆదర్శం

**- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.**





**సంగారెడ్డి, ఏప్రిల్ 14,మన మహతి న్యూస్ :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లాలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుని రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్మరణీయుడని అన్నారు. భారత రాజ్యాంగం గొప్పదని, యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ధైర్యం, నమ్మకం తో ముందుకు సాగితే వారి భవిష్యత్తు మాత్రమే కాక దేశ ప్రగతికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా సంగెం పెద్ద తండ గ్రామ పంచాయతీ లో



**వరంగల్ జిల్లా ఏప్రిల్ 14 మహతి న్యూస్ ప్రతినిధి:-**
భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి ప్రతీక, భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనకు మన ఘన నివాళులు
గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్
గుగులోత్ వినోదరవీందర్ నాయక్
పేదరికం నుంచి ప్రారంభమైన ఒక జీవిత ప్రయాణం...
అవమానాలు ఎదుర్కొన్న ఒక బాలుడు...
చదువును ఆయుధంగా తీసుకొని... దేశాన్ని మార్చిన మహానుభావుడు!
మనకు ఈ రోజు ఉన్న హక్కులు...
స్వేచ్ఛ... సమానత్వం... ఓటు హక్కు...
ఇవి అన్నీ ఆయన చేసిన పోరాటం ఫలితం.
బడుగు బలహీన వర్గాలకు గౌరవం...
మహిళలకు హక్కులు...ప్రతి మనిషికి సమానత్వం --- ఇవన్నీ ఆయన కలలు కాదు...
మన దేశంలో నిజం చేసిన విప్లవం!“శిక్షణ పొందండి, సంఘటితమవండి, పోరాడండి”ఈ ఒక్క సందేశం మన జీవితాలను మార్చగలదు.
ఆయనను స్మరించుకోవడం మాత్రమే కాదు...ఆయన ఆలోచనలను మన జీవితంలో అమలు చేయడం నిజమైన నివాళి.అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగాన్ని గౌరవిద్దాం...సమానత్వాన్ని కాపాడుదాం...న్యాయం కోసం నిలబడదాం!ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ గ్రామ సిబంది గ్రామ పెద్ద మనుషులు పాల్గొన్నారు. జై భీమ్! జై భారత్!


## అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**రాయపోల్, ఏప్రిల్ 14:** అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి, భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పలువురు నాయకులు, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు కొనియాడారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపినిచ్చిన నాయకులు.. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.

అంబేదర్క్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ.. దేశానికి ఒకే రాజ్యాంగం, సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, మానవత్వం, లౌకికత్వం వంటి విలువలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా యువత చెడు వ్యసనాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమాజంలో ఉన్నతమైన పదవులు సాధిస్తూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై నిర్భయంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాన సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని అన్నారు.
మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు, దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రాయపోల్‌తో పాటు మండలంలోని బేగంపేటలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై మానస, మండల విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, ఉమ్మడి దౌల్తాబాద్ ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అయ్యగల్ల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర నర్సింలు, మండల ఉపాధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, దళిత సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ





**న్యూఢిల్లీ, తెలంగాణ భవన్:**
భారత రాజ్యాంగ శిల్పి, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సాహం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించబడింది.జయంతి ఉత్సాహానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు మాజీ కేంద్రమంత్రి శ్రీ బలరాం నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ రవీంద్ర నాయక్ , మన ఎమ్మెల్సీ శ్రీ శంకర్ నాయక్ , రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోహన్ సింగ్ అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ , ప్రధాన కార్యదర్శులు నారాయణ నాయక్ బస్కి నాయక్ , భీముడు నాయక్, హరి ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను అనుసరించి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

**- ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాన్స్‌పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు అంజి రెడ్డి, కొమురయ్య, ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి ఐపిఎస్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, ఐఐటీ మేనేజ్‌మెంట్ తదితరులు హాజరు.**









**సంగారెడ్డి,ఏప్రిల్ 14,మన మహతి న్యూస్ :**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా “అరైవ్ అలైవ్” కార్యక్రమం రెండవ రోజు (ఏప్రిల్ 14)న ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాన్స్‌పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.
ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని హెచ్చరించారు.
వేగ పరిమితులు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు.
మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, ఇటువంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
పాదచారులు, సైకిల్ రైడర్లకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా “అరైవ్ అలైవ్” లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు
“అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత కార్యక్రమాలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని సమాజంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.
అనంతరం ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువతే బలవుతున్నారని, ఇది సమాజానికి తీవ్ర నష్టం అని పేర్కొన్నారు.
హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడే అత్యంత ముఖ్యమైన భద్రతా చర్యలని తెలిపారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com